జర్నలిస్ట్ నిఘా

# జెఎన్‌టీయూ కాకినాడ వీసీకి ఘన వీడ్కోలు

## అభినందన సభలో కుమార్‌పై ప్రశంసల జల్లులు



**కాకినాడ(నిఘాప్రతినిధి) :** జెఎన్‌టియుకె మూడవ ఉపకులపతిగా కొనసాగుతున్న ప్రొఫెసర్ వివిఎస్ కుమార్ పదవీ కాలం ముగిసింది. ఈ సందర్భంగా సోమవారం యూనివర్శిటీ అధికారులు, సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి రిజిస్ట్రార్ వివి.సుబ్బారావు అధ్యక్షత వహించగా ఓఎస్‌డి కేవీ రమణ సభకు స్వాగతం పలికారు. రిజిస్ట్రార్ సుబ్బారావు మాట్లాడుతూ స్వయంకృషితో యూనివర్శిటీలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఉపకులపతి కుమార్ హయంలో ముందంజ వేశాయన్నారు. ముఖ్యంగా నరసారావుపేటలోని యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసే క్రమంలో 80.94 ఎకరాలలో భవన నిర్మాణాలను చేపట్టారని, ఒక మార్కులో ఫెయిల్ అయిన విద్యార్థులకు లబ్ధి చేకూరేలా 0.15శాతం గ్రేస్ మార్కులను ఇచ్చి పాస్ పర్సంటేజీ పెరిగేలా చర్యలు తీసుకున్నారని, పలు భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేశారని, మూక్స్ ఆన్‌లైన్ కోర్సులను దిగ్విజయంగా నిర్వహించడంలో అవిరళ కృషి జరిపారన్నారు. ఈ క్రమంలో జెఎన్‌టియుకె సాంకేతిక పరంగా అద్భుత ప్రగతి సాధించిందన్నారు. అలాగే గ్రంథాలయాలను అనుసంధానం చేసి విద్యార్థులకు ఆన్‌లైన్ జర్నల్స్‌ను అందుబాటులోకి తెచ్చేలా కృషి చేశారని, జంబ్లింగ్ విధానం, ఎగ్జామ్ సెంటర్‌లో పనులు ఆలస్యం కాకుండా అధునాతన ప్రింటింగ్ మిషన్‌లను అమర్చారని, జెఎన్‌టియుకెను ప్రగతిపథంలో నడిపించారని ప్రశంసించారు. రెక్టార్ .పూర్ణానందం మాట్లాడుతూ వీసీ కుమార్ పరిపాలన పారదర్శకతతో కూడినదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేలా ఉండేదని, ఎవరినీ నొప్పించక తానొప్పక **(మిగతా 3వ పేజీలో)**





**(మొదటి పేజీ తరువాయి)**

అందరి హృదయాలలో స్థానం సంపాదించారని నవ్వుతూ అందరినీ పలుకరించి ఎంతటి పనినయినా ఇట్టే చేయించడంలో ఆయన చొరవ అభినందనీయంగా ఉండేదన్నారు. ఆర్&డి డైరెక్టర్ సిహెచ్.సాయిబాబు మాట్లాడుతూ వైస్‌చాన్సలర్‌గా విఎస్ఎస్.కుమార్ ఏపి ఎంసెట్ ఛైర్మన్‌గా కూడా నాలుగుసార్లు సారథ్యం వహించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించడంలో పటిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా జెఎన్‌టియుకె ప్రతిష్ట కీర్తి శిఖరాలు అధిరోహించేలా తీసుకువెళ్లారన్నారు. వీసీ కుమార్ మాట్లాడుతూ జెఎన్‌టియుకెను అభివృద్ధి మార్గంలో నడిపించేందుకు తన శాయశక్తులా కృషి చేశానని,ఇందుకు అధికారులు, సిబ్బంది ఎంతగానో సహకరించి తోడ్పాటునందించారన్నారు. ముఖ్యంగా పరిశోధనాభివృద్ధికై పలు ప్రాజెక్టులను చేపట్టామని, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను జెఎన్‌టియుకె ప్రాంగణంలో ప్రారంభించామన్నారు. అలాగే ఐఐఎండిపి కోర్సుల పాఠ్య ప్రణాళికను, కోర్స్ స్ట్రక్చర్‌ను మార్చి విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత పొందేలా చర్యలు తీసుకున్నామన్నారు. అలాగే మహిళా ఇంజనీరింగ్ కళాశాలలకు జంబ్లింగ్ విధానంలో మినహాయింపు కల్పించామని, పలు విదేశీ విశ్వవిద్యాల యాలతో అనుసంధానమై జేఎన్‌టీయూ కాకినాడ వర్సిటీ ఎంటెక్, పిహెచ్‌డి కోర్సులను చేపట్టడం జరిగిందన్నారు. క్రీడాభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించి క్రీడాకారులకు అన్ని రకాల వసతులు ఏర్పాటుచేసి వారు విజయం సాధించేలా కృషి చేశామన్నారు. జన్మనిచ్చిన తల్లిని, చదువు నేర్పిన విద్యాలయాన్ని ఎప్పటికీ మరువకూడదని, తాను జెఎన్‌టియుకె ఉపకులపతిగా విశ్వవిద్యాలయ అభివృద్ధికై సేవ చేసే అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్‌ల కు ఎంతగానో కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాన న్నారు. అనంతరం ఉపకులపతి విఎస్ఎ స్.కుమార్ దంపతుల ను దుశ్శాలువా లతో, పూలమా లలతో అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు, ప్రోగ్రాం డైరెక్టర్‌లు, యుసిఇకె, యుసిఇవి, యుసిఇఎన్ ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, పలు విభాగాల అధిపతు లు, అనుబంధ కళాశాలల ఛైర్మన్‌లు, ప్రిన్సిపాల్స్, జెఎన్‌టీయుకె టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.